విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

టీడీపీ తోనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్రంలో సైకో పాలన
- మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - కావలి : రాష్ట్రాభివృద్ధి జరగాలంటే, సంక్షేమం ప్రజలకు అందాలంటే తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదేమి కర్మ కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ 40 ఏళ్ళ తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడని ఉత్సాహం ఇప్పుడు కనిపిస్తుందని, ప్రజల్లో కసి పెరిగిందని, ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. ప్రస్తుతం ప్రజల్లో పూర్తి చైతన్యం కనిపిస్తుందని అన్నారు. రోజులు దగ్గర పడి వైసిపి నాయకులు అవాకులు చవాకులు పేలుస్తున్నారన్నారు. కందుకూరులో 8 మంది తన ఆత్మబంధువులు చనిపోవడం ఛాలా బాధాకర మన్నారు. ఆ త్యాగమూర్తుల ఋణం తీర్చుకోలేనిదన్నారు. ఒక్కొక్క వ్యక్తికి అన్నివర్గాల నుండి రూ.25 లక్షల 50 వేలు ఇవ్వడం జరుగుతుందని, ఇంకా విరాళాలు వస్తున్నాయన్నారు. మద్యం షాపుల ద్వారా ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ఎక్కడా ఆన్ లైన్ విధానం ఈ మద్యం విక్రయాల్లో లేదని, అవన్నీ ముఖ్యమంత్రి జేబులోకి పోతున్నాయన్నారు. రాష్ట్రంలో సైకో పాలన సాగిస్తున్నారని, దానికి పోలీసులు సహకరిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ తిరిగి ఇచ్చే రోజులు తొందరలో ఉన్నాయన్నారు. దేశంలోనే అత్యధిక ధనవంత ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ముందు ఉన్నారన్నారు. కానీ ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదన్నారు. ఎంతో మంది ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వలస పోతున్నారన్నారు. సంక్షేమానికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. టీడీపీ ప్రభుత్వం రూ.2 వేలు చేసిన పెన్షన్, ప్రస్తుతం రూ.250 మాత్రమే పెంచుతూ ఉన్నారన్నారు. ప్రస్తుతం చని పోయిన కుటుంబాలకు అందాల్సిన చంద్రన్న భీమా అందడం లేదన్నారు. ప్రస్తుతం అన్న క్యాంటిన్, పెళ్లి కానుక లేదన్నారు. ఎంతో మంది నిరుద్యోగులు జాబ్ క్యాలండర్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పెట్టుబడులు లేక యువతకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఆంధ్రాను గంజాయి రాజధానిగా ముఖ్యమంత్రి చేశారన్నారు. మత్తుకు బానిసైతే యువత నిర్వీర్యం అయిపోతారని అన్నారు. పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కె దక్కుతుందన్నారు. రామాయపట్నం పోర్టు పూర్తి అయి ఉంటే కావలి మహానగరం అయి ఉండేదన్నారు. డబ్బులు ఆశపడి కాంట్రాక్టర్లను మార్చి పోర్టును ఆలస్యం చేశారన్నారు. పెన్షన్ లలో కోత విదిస్తున్నారన్నారు. కావలి లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు నిర్వహించి, అనేక మందిని పొట్టన బెట్టుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ ఒక భస్మాసురుని చేతిలో కావలి నియోజకవర్గం ఉందని, దాని నుండి విముక్తి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ పెంచి పోషించిన ప్రస్తుత రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావుకు వైసిపి లో చేరాక, ఢిల్లీలో విలువుందేమో కానీ, కావలి లో ఫ్లెక్సీ వేసుకునే అధికారం కూడా లేదని విమర్శించారు.

చంద్రబాబు రోడ్ షోకు అపూర్వ స్వాగతం

- భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

విశాలాంధ్ర - కావలి : ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, టీడీపీ అధినేత చంద్రబాబు కు కావలి పట్టణంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. బుధవారం సాయంత్రమే కావలి పట్టణానికి చేరుకోవలసిన చంద్రబాబు కందుకూరులో ప్రమాదం లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి రావడంతో రాత్రి సమయంలో విచ్చేసినప్పటికీ ప్రజలు ఆయన కోసం ఎదురుచూస్తూ ఉండిపోయారు. కావలి జాతీయ రహదారిపై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆయనకు సాదర స్వాగతం పలికారు. తెలుగుదేశం నాయకులు భారీ గజమాలను చంద్రబాబుకు వేసి ఆనందం వ్యక్తం చేశారు. రోడ్ షో లో పాల్గొన్న చంద్రబాబు ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ నేనున్నానన్న భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు.

టిడిపి సైనికులకు నివాళులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని తెలుగు దేశం పార్టీ బుధ వారం కందు కూ రు లో జరిగిన దుర్ఘటనలోమృ తి చెందిన వారికి టీడీపీ మండల నాయకులు నివాళు లర్పించా రు. కందు కందుకూరులో మర ణించిన తెలుగుదేశం పార్టీ కు టుంబ సభ్యులు , తెలు గుదేశం పార్టీ అభ్యున్నతికి పా టుపడిన వీర సైనికుల మర ణా నికి చింతిస్తూ తెలుగుదేశంపార్టీ రాపూరు మండల కమిటీ ఆధ్వ ర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రా పూరు మండల టిడిపి అధ్యక్షు లు దందోలు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, టిడిపి తిరుపతి పార్లమెంటు మైనార్టీ ఉపాధ్య క్షులు ముక్తార్, నియోజవర్గ తె లుగు రైతు ప్రధాన కార్యదర్శి బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, నియో జవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్, కస్టర్ యూనిట్ ఇన్చార్జి దువ్వూరు ఊరు శ్రీధర్ రెడ్డి,రాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణు గోపాల్, కోటూరుపాడు రాజా, వసంతు, మండల నా యకులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు తరలి వెళ్లిన తమ్ముళ్లు

విశాలాంధ్ర -అనుమసముద్రంపేట: నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో జరిగిన చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏఎస్ పేట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటకృష్ణారెడ్డి, డాక్టర్ ఖాజామీయా, వాకిచర్ల బాబు ,శ్రీధర్ నాయుడు, ఎస్ దాని, అఫ్జల్ తదితరుల ఆధ్వర్యంలో కార్యకర లు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో సద్దాం, కొండల రావు, నజీర్, భాష తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులిగుంట ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా తరలిన కార్యకర్తలు, అభిమానులు

విశాలాంధ్ర- జలదంకి: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు నాయకులు కావలిలో జరుగుతున్న చంద్ర బాబు నాయుడు రోడ్ షోకు భారీగా, స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. కావలిలో టిడిపి పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ఖరారు కావడంతోనే జలదంకి మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి పార్టీ నాయకులను కార్యకర్తలను చంద్రబాబు నాయుడు పర్యటనను విజయ వంతం చేసేందుకు అందరినీ సన్నద్ధం చేశారు. ఈ క్రమంలో రెండు మూడు రోజుల నుంచి నాయకులు కార్యకర్తలు మాట్లాడటం తో బిజీ అయ్యారు. చంద్రబాబు నాయుడు పర్యటన టిడిపి నేతలు ఖుషీని నింపింది. మండలంలోని నేతలంతా మధు రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడెక్కడ జనాలు కావలి సభకు హాజరు అయ్యేలా చేయడంలో సఫలీకృతమయ్యారు.

ఇదేమి కర్మ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన జనం

విశాలాంధ్ర- నెల్లూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కావలి నియోజక వర్గానికి విచ్చేసిన సందర్భంగా అల్లూరు మండలం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు సుమారు 6500 మందితో భారీ ర్యాలీతో కావలికి తరలి వెళ్లారు ఈ సందర్భంగా గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ మాట్లాడుతూ వైసిపి అరాచకాలకు తెర పడిందని ఈ ర్యాలీతో వైసిపి నేతలకు బయందోళన మొదలైందని రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ పరిపాలన కోరుకుంటున్నారని దీంతో టీడీపీకి మళ్ళీ పూర్వ వైభవం వచ్చిందని ఆయన తెలిపారు .

ప్రజలకు ప్రభుత్వానికి వారతులు వాలంటీర్లు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఉదయ గిరి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వాలంటరీ వ్యవస్థ ప్రభుత్వా నికి ప్రజలకు వారధిలా పిలిచిందని స్థానిక శాసన సభ్యులు మేకపాటి చంద్ర శేఖ ర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుపతి తిరుమల దేవస్థానం కళ్యాణ మండపంలో మండలంలోని సచివా లయ కో కన్వీనర్లు వాలంటీర్లకు సమావేశ మయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం భారతదేశంలో ఎక్కడ లేని విధంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సామాన్యులకు అతిచేరువలు ప్రభుత్వాన్ని తీసుకెళ్లారని సందర్భంగా ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వాన్ని మరోసారి విజయపథంలోకి నడిపిస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి చచ్చుకుపోయేలా ప్రచారం చేయాలని వారు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఉపసర్పంచ్ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, దాసరపల్లి సర్పంచ్ షేక్ గౌస్, మదిన్ షేక్ మూర్తిజ , హుస్సేన్ జిల్లా వస్తు బోర్డు డైరెక్టర్ గడాల్సి ఎస్థాని, వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి , సచివాలయం కో కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

శక్తికి మించి రూరల్ అభివృద్ధికి కృషి చేస్తున్నా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎమ్మెల్యే అంటే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనేలా తన పనితీరును ఎప్పటికప్పుడు మెరుగు పరుచు కుంటూ నిత్యం జనంలో మమే కమై ముందుకు వెళ్తున్నానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద గురువారం పెద్దల ఆశీర్వాద ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తన శక్తికి మించి అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిరంతరం పని చేస్తు న్నామన్నారు. నెల్లూరు జిల్లాలో ఎన్నో రాజకీయ కుటుంబాలు ఉన్న ప్రజలు తనకు ఎమ్మెల్యేగా రెండుసార్లు అవకాశం కల్పించారని, ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. పెద్దల సూచ నలు, సలహాలతో నెల్లూరు రూరల్ శాసనసభ్యుడిగా ప్రజల్లో మరింత విస్తృతంగా పని చేసేందుకు ఈ ఆశీర్వాద ఆత్మీయ సమావేశం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తో పాటు పలువురు కార్పొరేటర్లు, వైసీపీ డివిజన్ ఇంచార్జి లు పా ల్గొన్నారు.

3న గడప గడపకు మన ప్రభుత్వంను జయప్రదం చేయాలి

- డిఏఏబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్

విశాలాంధ్ర- కోవూ రు: జనవరి 3న జరిగే, కోవూరు పట్ట ణం లో గడప గడప లో పాల్గొన పోతున్న ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి కార్యక్రమం ను జయ ప్రదం చెయ్యాలని కోవూరు లోని 5వ సచివాలయం లో గురువారం సమీక్ష నిర్వహించడం జరిగింది అని డిఏఏబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్స్ కు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యువజన విభాగం అధ్యక్షులు, చిరంజీవి, కో ఆప్షన్ సభ్యులు, జుబేర్ బాషా బొందిలి కార్పొరేషన్ చైర్మెన్ కిషోర్ సింగ్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి భాస్కర్ మండలం బీసీ సెల్ అధ్యక్షులు కేతా మల్లికార్జున్, బాలాజీ అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర- కలువాయి: మండ ల పరిధిలోని 8వ తరగతి విద్యార్థులకు కలువా యి లోని బివిఎన్ఆర్ జెడ్పీ హైస్కూల్ నందు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయ ణ రెడ్డి , రెడ్డి కార్పొరే షన్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతోఆనం మాట్లాడుతూ ఈ ట్యాబులు ని ఉపయోగించుకొని భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానం పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశించి మాట్లాడారు.

సచివాలయ కన్వీనర్లతో సమావేశం

స్థానిక ఉమామహేశ్వరి కళ్యాణమండపం నందు నూతనంగా ఏర్పా టు చేసిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వ హించారు ఆనం మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేస్తూ పార్టీ బలోపేతం కృషి చేయాలని నూతన సంవత్స రానికి సంబంధించి పెన్షన్ 2750 ఇస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఎం వి కృష్ణారెడ్డి సొసైటీ అధ్యక్షులు చల్లా సుబ్రహ్మణ్యం రెడ్డి మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నెల్లూరు రవీంద్ర రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కృష్ణపట్నం ఓడరేవు సృష్టించిన అరుదైన చారిత్రక మైలురాయి

విశాలాంధ్ర- ముత్తుకూరు: యం.వి.ఎస్.ఎస్. హైరున్ 28 డిసెంబర్ 2022 తెల్లవారుజాముున విజయవంతంగా కృష్ణపట్నం ఓడరేవు పరిమితుల నుండి చైనా కు బయలుదేరింది. ఈ క్షణం కృష్ణపట్నం ఓడరేవు రికార్డులలోనే కాకుండా భారతదేశ సముద్ర చరిత్రలో కూడా సువర్ణాక్షరాలతో నమోదైంది. భారతీయ సముద్ర పరిశ్రమలో మొట్టమొదటిసారిగా, గరిష్టంగా 17.85 మీటర్ల డ్రాఫ్ట్ పూర్తిగా లోడ్ చేయబడిన కేప్ సైజర్ షిప్ 168100 ఏంటి టన్నుల ఇనుప ఖనిజాన్ని లోడ్ చేసిన తర్వాత బయలు దేరింది. ఇది భారతీయ ఓడరేవుల నుండి ఇప్పటివరకు ప్రయాణించిన అత్యంత లోతైన డ్రాఫ్ట్. అపురూపమైన ఘనత సాధించింది. కృష్ణపట్నం ఓడరేవు సూపర్ ఎఫెక్టివ్ టీమ్‌కి బోలెడంత ప్రశంసలు పుష్కలంగా ఉన్నాయి. కొత్త శిఖరాలను చేరుకోవడానికి అద్భుతమైన నిబద్ధత ఫలితాలను చూపించింది. కృష్ణపట్నం ఓడరేవు బృందం కృషి, అంకితభావం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎం.వి. ఎన్.ఎస్ హైరున్ 23 డిసెంబర్ 2022 పి.ఎం. నాడు ఓడ సురక్షిత బెర్త్ కోసం యుక్తి ప్రణాళికను రూపొందించిన తర్వాత మరియు 17.85 ఎంటిఆర్ డ్రాఫ్ట్, 168100 శాతం ఎంటి ఐరన్ ఓర్ లోడ్తో ప్రయాణించిన తర్వాత బెర్త్ చేయబడింది. ఈ ప్రణాళికను మెరైన్ బృందం విజయవంతంగా అమలు చేసింది. హెచ్‌జడ్ఎస్‌పి కెప్టెన్ పాధి, కెప్టెన్ బిభూపాద సాహూ నిపుణుల మార్గదర్శకత్వంలో సీఇఓ మిస్టర్ జీజె రావు, మిస్టర్ సంజోయ్ కోథా సర్ నుండి నిబద్ధతతో వ్యవహరించారు. ఈ ల్యాండ్‌మార్క్ కృష్ణపట్నం ఓడరేవు ఖ్యాతిని ఈ రికార్డును సాధించిన మొదటి భారతీయ ఓడరేవుగా అత్యున్నత స్థాయికి చేర్చింది. ఇది పోర్ట్ కలిగి ఉన్న పుష్కలమైన కానీ అన్లాక్ సంభావ్యత యొక్క చిత్రాన్ని కూడా అంచనా వేసింది. వ్యూహాత్మక స్థానం, సహజ స్థలాకృతి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు. ఈ సామర్థ్యాన్ని వాస్తవికతకు అన్లాక్ దంలో నిమగ్నమైన సూపర్-ఎఫెక్టివ్ మేనేజ్ మెంట్ బృందంతో పాటు, కృష్ణపట్నం ఓడరేవుకు గొప్ప భవిష్యత్తు ఉంది. కృష్ణపట్నం ట్యాగ్ లైన్ సరిగ్గా చెప్పినట్లు "ది బిగ్గెస్ట్ పోర్ట్ ఆన్ ది హారిజోన్", పోర్ట్ ఆపరేటర్ అదానీ పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ (ఏపీఎల్) ఈ అసంపూర్తి కలను సాకారం చేసుకోవడంలో సరైన దిశలో పయనిస్తోంది. పోర్టుకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. ట్రాఫిక్లో దామాషా పెరుగుదలతో నిలకడగా పెరుగుతున్న హ్యాండ్లింగ్ సామర్థ్యంతో, ఇది త్వరలో భారతీయ విదేశీ వాణిజ్యంలో స్వీటెస్ట్ స్పాట్గా మారబోతోంది.

వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచ క్ర వాహనాల వేలం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లోని ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స ర్కిల్ కార్యాలయంలో గురువారం వివిధ కేసుల్లో పట్టు బ డిన మోటార్ సైకిల్ వాహనాలు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ డేట్ ఎస్.కృష్ణ కిషోర్ రెడ్డి ప్ర త్యక్ష పర్యవేక్షణ లో బహిరంగ వేలం వేశారని రాపూరు ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో ఇ న్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ కృష్ణ కిషోర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్ డైరెక్టర్ లక్ష్మి ఆదేశాల మేరకు అక్రమ మద్యం సారా తరలిస్తు న్న వాహనాలను సీజ్ చేసిన 7 వాహనాలను వేలం ప్రభుత్వం రేటు ఒక లక్ష ఐదువందలు నిర్ణయించగా వేలం పాటలో లక్ష ముప్పై వేల ఐదు వందలు కు వేలం ద్వారా ముప్పై వేలు నిర్ణ యించిన రెటుకన్న ఎక్కువ వచ్చిందని తెలిపారు. .క్రిష్ణ కిషోర్ రెడ్డి ప్రజలకు తెలియ జెస్తు ఎవరైనా అక్రమ మద్యం నాటు సారా అక్రమ బెల్ట్ షాపు లు అక్రమ ఇసుక తరలిస్తుంటే మీరు ఈ14500 నెంబర్ కు ఫోన్ చెయ్యాలని,మీ సహాయం సహకారాలు అందించాలని మీ పెద్దలను గోప్యంగా ఉంచుతా మని తెలిపారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించండి : ఎంపీపీ

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనేభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తును పొందుతారని ఏఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి తెలిపారు. ఏఎస్పేట మండలం శ్రీ కొలను, కావలి ఎడవల్లి ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య ,వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ముఖ్యఅతిథిగా ఎంపీపీ బి పద్మజా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల బిడ్డలు ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువగా చదువుతారు అన్నారు. వారి జీవితాలు బంగారు మయం కావాలంటే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పట్టుదలతో మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. హెచ్ ఎం లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతికత కలిగిన ట్యాబ్లు అందజేసిందని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థినిలు వర్షిత ,మౌనిక మాట్లాడుతూ తమ భవిష్యత్తు కోసం వేలాది రూపాయల విలువైన ట్యాబులను ఉచితంగా అందజేసిన ముఖ్యమంత్రి జగన్ మామ య్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సదా వారికి రుణపడి ఉంటా మన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులను ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ధనమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కో ఆప్టెడ్ మెంబర్ మల్యాద్రి నాయుడు, హెచ్ఎంట వెంకటేశ్వర్లు, పోతులూరయ్య, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- రాపూరు: ఆంధ్రప్ర దేశ్ పంచాయతీరాజ్ మిని స్టీరియల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్, రాపూరు తాలూకా యూనిట్ జనరల్ బాడీ ఎన్ని కలు నిర్వహించారని ఎన్నికల అధికారి రాపూరు మండల అభివృద్ధి అధికారి అమోసు బాబు తెలిపారు. ఈ సందర్భంగా అమోసు బాబు మాట్లాడుతూ రాపూరు లోని మండల పరిషత్ కార్యాల యం నందు గురువారం ఉదయం11 గంట లకు జరిగిన ఎన్నికలలో అధ్య క్షులుగా పి.చంద్రశేఖర్, ఉపాధ్య క్షులుగా ఎస్.కరుణాక ర్,కార్యదర్శిగా టి.రవికుమార్, సంయుక్త కార్యదర్శిగా కె.వి.ఎం ప్రసాద్ కోశాధి కారిగా కుమారి కేఉదయ మునుస్వామి కౌన్సిల ర్ 1 గా పి రఘు జిల్లా కౌన్సిలర్ 2ఎం బలరాం లను ఏకగ్రీవం గా ఎన్నుకు న్నారన్నారు. ఎన్నికైన వారి చేత ప్రమాణ స్వీకారం చేయించామని ఎలక్షన్ అధికారి అమోసు బాబు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి చేయాలి

విశాలాంధ్ర- అనుమ సముద్రంపేట: గడపగ డ పకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగం గా వచ్చిన సమస్యల పరిష్కా రానికి అందరూ సమిష్టి గా కృషి చేయాలని ఎంపీడీవో ఎం భాస్కర్ తెలిపారు. ఎ ఎస్ పేట మండలం అనుమసముద్రం, ఏఎస్పేట సచివాలయాల పరిధిలో ఆయా పంచాయతీ సర్పంచులు హజరత్ అమ్మ ,తాజున్నీసా జిలాని అధ్యక్షతన రివ్యూ సమావేశాలు నిర్వహించారు. అనుమసముద్రం సచివాలయంలో ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ 450 సమస్యలను ప్రజలు అధికారులు దృష్టికి తెచ్చారని వాటిలో 35 సమస్య లను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. మిగిలిన సమస్య లను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఎక్కువగా 125 రెవెన్యూ సమస్యలు ఉన్నాయని తెలిపారు.గృహ నిర్మాణ సంస్థ పరిధిలో 70, రోడ్ల సమస్యలు 71, మురికి కాలువల నిర్మాణం కోసం 86, నిరుద్యోగ యువకులు 44 సమస్యలను అధికారులు దృష్టికి తెచ్చారని తెలిపారు. ఆయా శాఖల పరిధిలో సమస్యల పరిష్కారానికి అధికారు లు నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్రమ్మ, ఈవో పీఆర్డి ఎస్దాని, సెక్రెటరీ అనిల్, విఆర్ఓ రాఘవులు, వైసిపి నాయకులు పులిమి వెంకట రమేష్ రెడ్డి సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలన్నదే సీఎం జగన్ లక్ష్యం

మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి



విశాలాంధ్ర- కోవూరు: ఏపీలో నాడు నేడు కార్యక్రమం లో భాగంగా, అమ్మ వడి, గోరుముద్ద, తో పాటు విద్యార్థుల కు ఉజ్వల భవిష్యత్తుకోసం ట్యాబ్ లను పంపిణీ చేసి, ఉన్నత శిఖరాలని అధిరోహించడమే ఏపీ సీఎం జగన్ మోహనరెడ్డి లక్ష్యం అని మాజీ మంత్రి. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. కోవూరు లోని ప్రభుత్వం బాలికొన్న త పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్యాబ్ లను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. మండలం లోని 8వ తరగతి చదువు తున్న బాలబాలికలకు 678మంది కి ట్యాబ్ లు పంపిణీ చేసారు. ఇప్పటికే గడప గడప లో 49వేల ఇళ్ళు లను తిరిగి నట్లు ఎమ్మెల్యే చెప్పారు, ఎవరూ కష్టపడి బాగా చదివితే వారికి రాత బాగుంటుందని అన్నారు. చదువు కు భారీ గా ఖర్చు పెట్టి ఈ ట్యాబ్ లను సమకూర్చిన దేశములో జగన్ ఒక్కరేనని అన్నారు. విద్యార్థులు గ్లోబల్ స్టూడెంట్ గా ఎదగాలి అనే కాన్సెప్ట్ తో నే ప్రభుత్వం ఇలాంటి పరికరాలను పంపిణీ చెయ్యడం ఒక వరమని నెల్లూరు జిల్లా, విద్యా శాఖ అధికారి సుబ్బారావు అన్నారు. కోవూరు నియోజకవర్గం శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పాఠశాల ల అభి వృద్ధికి కృషి చేసే మహా నాయకుడని కొని యాడారు. రాయలసీమ పట్టభద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పెర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే ప్రసన్న ను కలుసు కొని, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో, డిఎఎబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, చైర్మెన్ పచ్చిపాల రాధా కృష్ణ రెడ్డి. ఏఎబి చైర్మెన్ ప్రసాద్ రెడ్డి సొసైటీ చైర్మెన్ మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ శ్రీలత వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి. ఎంపీడీఓ శ్రీహరి. తహసీల్దార్ పద్మజ. రహీం, నరసింహ మూర్తి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు రావు, పలు స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, మల్లి, ఉన్నారు. ఎంపీటీసీ లు పర్వీన్, వేణు. గంగ వరం సర్పంచ్ లక్ష్మి కుమారి, ఉపసర్పంచ్ మోషా. పడుగు పాడు ఉపసర్పంచ్ అహమ్మద్, వైసీపీ నాయకులు కేతం మల్లికార్జున. సచివాలయం సిబ్బంది, రెవెన్యూ ఇన్స్పెక్టర్, రమణయ్య. వాలంటీర్స్ పాల్గొన్నారు.

పార్టీ ఆదేశిస్తే ఉదయగిరి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : చేజర్ల సుబ్బారెడ్డి

విశాలాంధ్ర- సీతారాంపురం: రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అధిష్టానం ఆదేశిస్తే ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయదానికి సిద్ధంగా ఉన్నానని ఉదయగిరి మాజీ ఎంపీపీ, చేజర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం సీతారామపురంలోని బిట్-1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజు నివాసంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వైసిపి పార్టీ ఆవిర్భావం నుండి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డామని అదే విధంగా 2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలో తమను ఎన్నో ఇబ్బందులకు గురిచేసినప్పటికీ ఉదయగిరి ఎంపీపీగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా ఉన్నామన్నారు. అప్పటి అధికారులు పోలీసులు తమపై కక్ష సాధింపు చర్యలు చేసినా ధైర్యంగా నిలబడుతూ కార్యకర్తల ను కాపాడుకుంటూ పార్టీని బ్రతికించుకున్నామని అయితే 2019 ఎన్నికలలో వైసిపి అధికారంలోకి రావడానికి శాయశక్తుల కృషి చేశామని అయితే అధికారంలో ఉన్నామనే కానీ కార్యకర్తలకు ఎటువంటి న్యాయం చేయలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ్యుడు కొంత వర్గానికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ తమను ఇబ్బందులకు గుర్తు చేస్తున్నారని, నియోజకవర్గంలోని ప్రతి మండలంలో గ్రూపులను ప్రోత్సహిస్తూ నిజమైన వైసిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఇలాంటి స్వార్థ రాజకీయాల వల్ల వైసిపి నాశనం అయిపోయిందని అధిష్టానం వెంటనే ప్రక్షాళన చర్యలు తీసుకొని నియోజకవర్గానికి ఇన్చార్జిని ప్రకటిస్తే పార్టీ బలోపేతమయ్యే అవకాశం ఉండి రానున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం నుండి వైసీపీ గెలిచే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అధిష్టానం ప్రకటించిన వెంటనే నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ సీతారామపురం నుండి జలదంకి వరకు పాదయాత్ర నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎంపీటీసీ అల్లూరు రాజు మాట్లాడుతూ వైసిపి పార్టీ కార్యాలయంలో మండల వైసిపి కన్వీనర్ గా పాణం రమణయ్య పేరు ఇప్పటికీ ఉందని అయితే మండలంలో మాత్రం చింతం రెడ్డి సుబ్బారెడ్డి కన్వీనర్ గా చెప్పుకుంటూ వ్యవహరించడం ఏంటని, అంతేకాకుండా నూతన మండల కన్వీనర్ గా అయ్యవారి పల్లి సర్పంచ్ దుర్గయ్యను ఎమ్మెల్యే నియమించారని పానేం రమణయ్య ప్రకటించినట్లు ఇటీవల కథనాలలు వెలువడిన నేపథ్యంలో మరుసటి రోజు నుండి వార్తా కథనాలలో వచ్చిన విషయం అవాస్తమని సుబ్బారెడ్డి వర్గీయులు ప్రచారం చేయడం అర్థం కాని పరిస్థితి అన్నారు. ఇప్పటికైనా అసలైన మండల పార్టీ కన్వీనర్ ఎవరో తేల్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పై ఉందని, మండల కన్వీనర్ గా బీసీలకు చదువుకున్న యువకులకు అవకాశం కల్పిస్తే మండలంలో పార్టీ పూర్వ వైభవం పుంజుకుంటుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపిటిసి ఉప్పుటూరు హరి ,అబ్బిరెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పోగొట్టుకోవడం బాధాకరం

మాజీ మంత్రి పరసా రత్నం

విశాలాంధ్ర- కోవూరు: కందుకూరు లో జరిగిన బాబు సభలో తొక్కిసలాట లో అపశృతి లో కుటుంబ సభ్యులు ను పోగొట్టుకొన్నాం.. వారికి పార్టీ అండగా ఉందని, 10లక్షలు పరిహారం కూడ టీడీపీ ఇచ్చింది. క్షత గాత్రులకు పార్టీ కేడర్ దగ్గర ఉండి చికత్స చేయూస్తున్నారు. అని ఈరోజు 30న జాతీయ అధ్యక్షులు చంద్రబాబు కోవూరు లో జరిగే రోడ్డు షో సభ కు తగిన జాగ్రత్త లు పాటించి సభను జయప్రదం చెయ్యాలని మాజీ మంత్రి పరసా రత్నం అన్నారు. గురు వారం కోవూరు టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశం ములో పరసా మాట్లాడారు. కోవూరు టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ. టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం బాబు కోవూరు విచేయుచున్నారు ఈ నేపథ్యంలో అందరు క్రమం తప్ప కుండా క్రమశిక్షణ తో మెలిగి సభ ను విజయవంతం చేసి బాబు ను ఘనంగా స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నేతలుకోవూరు ప్రోగ్రాం పరిశీలకులు ధర్మ వరపు సుబ్బారావు టీడీపీ నాయకులు, ఇంతా మల్లారెడ్డి. బాల రవి, ఫైరోజ్, శ్యాం నాటకరాణి వెంకట్, బెల్లం కొండ విజయ్. బాల రవి వెంకటేశ్వర్లు, సునీల్ రెడ్డి, హరి, అశోక్ రెడ్డి, యుద్ధన పూడి నాగరాజు. రాజగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పిఎంపి కోశాధికారిగా శాఖవరపు వేణుగోపాల్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: తాడేపల్లిగూడెంలో జరిగిన పీఎంపీ 60 వసంతాల వేడుకలలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలలో రాష్ట్ర పీఎంపీ కోశాధికారిగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ ని రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా గురువారం బుజబుజనెల్లూరు లోని జిల్లా పీఎంపీ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పరావస్తు వేణుగోపాల్ ని ఘనంగా సన్మానించి మాట్లాడుతూ భారతదేశంలో ఈనాటికి గ్రామాల్లో పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుతున్నాయి అంటే అది పీఎంపీలు వల్లనేనని, పీఎంపీలు లేని సమాజాన్ని ఎవరు ఊహించలేరని అన్నారు. గత 60 సంవత్సరాలుగా ప్రజలకు అత్యంత చేరువలో ప్రాథమిక వైద్య సేవలు అందించేది పీఎంపీ లేనని అన్నారు. బడుగు బలహీనవర్గాల పేదలకు ప్రతిచోట పిఎంపిలు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. జిల్లాలో గత 25 సంవత్సరాల నుంచి సేవలందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ ను రాష్ట్ర పీఎంపీ అసోసియేషన్ కోశాధికారిగా ఎన్నికవ్వటం అభినందనీయమన్నారు. వేణుగోపాల్ కు ఎన్నో అవార్డులు, రివార్డులు, సన్మానాలు, సత్కారాలు జరిగినవని, ఇది గుర్తించిన రాష్ట్ర కమిటీ వారిని కోశాధికారిగా నియమించారన్నారు. ఈసందర్భంగా వేణుగోపాల్ ను పీఎంపీలు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పి.ఎం.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చాటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, నూర్జహాన్ బేగం, జిల్లా పీఎంపీ నాయకులు ఓ.మస్తానయ్య, షేక్.సత్తారు జి.శేషయ్య, యన్.ప్రసాదు, యు. రామదాసు, డి.శ్రీనివాసులు, జి.పెంచలయ్య, ఎస్.రాము, నాగరాజు, మధుసూధన్ పాల్గొన్నారు.

నెల్లూరు నగర పాలక సంస్థలో విధులు బహిష్కరించిన కాంట్రాక్టర్ కార్మికులు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థలో కాంట్రాక్టర్ కింద పనిచేయుచున్న చెత్త వాహనాల డ్రైవర్లు పెండింగ్లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం విధులు బహిష్కరించారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు,సీఐటీయూ నెల్లూరు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ ప్రసంగించారు. నెల్లూరు నగరపాలక సంస్థలో 200కు పైగా చెత్త వాహనాల డ్రైవర్లు ఉన్నారని, వారిలో 150 మందికి 18,500 జీతం ఇస్తుండగా మిగతా 50 మందికి 8250 రూపాయలు జీతం ఇస్తున్నారని అన్నారు. నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా బకాయిలు పెట్టి ఉన్నారని అన్నారు. జీతాలలో పట్టుకున్న పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలలో జమ చేయడం లేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా కాంట్రాక్టర్ వ్యవస్థకు వ్యతిరేకంగా సీఐటీయూ తో కలిసి ఉద్యమాలు చేసిన నెల్లూరు సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ వ్యవస్థను తీసుకు రావడం సిగ్గుచేటని అన్నారు. గత నాలుగు నెలల నుండి జీతాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించమని అధికారులని కోరిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. విధిలేని పరిస్థితుల్లో విధులు బహిష్కరించ వలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే కార్మికుల సమస్యల పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు డి.సంపత్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం అశోక్, నాయకులు వెంకటేశ్వర్లు, పవన్ పాల్గొన్నారు.

జిల్లా వైద్యశాఖాధికారి పెంచలయ్య ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - గుడ్లూరు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మండలంలో అమలు జరుగుతున్న విధానాన్ని స్థానిక మెడికల్ ఆఫీసర్ మారుతీరావును అడిగి తెలుసుకొని, ఆరోగ్య సిబ్బంది అందరూ ఎఫ్.ఆర్.ఎస్ (ముఖ హాజరు విధానం) లో అటెండెన్స్‌ను వేస్తున్న విధానంను తనిఖీ చేశారు. కోవిడ్ గురించి మండలంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం, మళ్లీ ప్రజలకు కోవిడ్ మహమ్మారి వ్యాప్తి గురించి అవగాహన కల్పించడం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరును పరిశీలించారు. అనంతరం పీ.హెచ్.సీలో కిడ్నీ వ్యాధిగ్రస్థురాలు కు ఆక్సిజన్ తో చికిత్స అందించడంను డి.ఎం.హెచ్.ఓ స్వయంగా పరిశీలించి సూచనలు, సలహాలను స్థానిక వైద్య సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ భాస్కర్ రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం నిధులతోనే రాష్ట్రాభివృద్ధి: బిజెపి

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ప్రాంతీయ పార్టీలతో కాదని కేంద్రప్రభుత్వం బీజేపీతోనే సాధ్యమని రాబోవు ఎన్నికల లో బిజెపిని గెలిపిస్తే అభివృద్ధికి కేంద్రం నిధులతో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, కులాల పార్టీల వల్ల అభివృద్ధి కాదని వెంకటగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. రాపూరులోని మద్దల మడుగు సెంటర్ వద్ద తెలుగు గంగ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మండల బిజెపి కార్యకర్తల సమావేశం లో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాపూరు మండలా నికి 969 ప్రభుత్వ ఇళ్లు మంజూరు చేస్తే వాటిల్లో 879 ఇళ్లకు పర్మిషన్ ఇచ్చారని వాటిల్లో 484 రిజిస్ట్రేషన్ అయ్యాయని అధికారులు చెప్తున్నారన్నారు. పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని అడిగితే అడవి పోరంబోకు అని మేత పోరంబోకు అని అక్కడే 70 నుండి 80 సంవత్సరాలు ఇల్లు కట్టుకొని నివాసం ఉంటుంటే ఈ విధంగా పీఎం ఇళ్లను ఆపడం ఏమిటని నిలదీశారు. మండల ప్రజాప్రతి నిధులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని సర్పంచ్ నుండి పార్లమెంట్ వరకు వైసీపీని గెలిపిస్తే వాళ్లు చేసే పని శూన్యం అని ఇది తాము చెప్పాల్సిన అవసరం లేదని అధికార పార్టీ వెంకటగిరి నియో జకవర్గ ఎమ్మెల్యే ఆనం నిన్న జ రిగిన సభలో ప్రభుత్వాన్నే ఘాటుగా విమర్శించడం రాష్ట్ర ప్రజలందరు గమనించారని, ఇప్పుడు ఏమైనా పనులు జరుగుతున్నాయంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల తోనే జరుగుతున్నాయని కానీ రాష్ట్రప్రభుత్వం ద్వారా ఏ ఒక్క అభివృద్ధి పనిచేసే దాఖలాలు లేవని రాపూరు మండలంలో ఎన్నో రకాల సమస్యలు ఉన్నాయని, అన్ని ప్రాంతాలలోనూ సమస్యలేనని ఈ సమస్యలన్నీ తీర్చాలంటే బిజెపిని గెలిపిస్తే కేంద్ర నిధులతో కుల, మత భేదాలు లేకుండా అందరిని అభివృద్ధి పరిస్తే రాష్ట్రం అభివృద్ధి అవుతుందని ఎస్ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దూడల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి తిక్కమ నెని వేంకటరత్నం, ప్రదీప్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక, జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. గురువారం జలదంకి మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ప్రతి పాఠశాల కార్పొరేట్ పాఠశాలను తలదన్నేలా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. నాడు నేడు లతో పాఠశాలలకు మహర్దశ పట్టిందన్నారు. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, వైస్ ఎంపీపీ పాలవల్లి మాలకొండ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి,వైసిపి నేతలు ఇసుక మదన్ మోహన్ రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, గండు కృష్ణారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు దృష్టిని ఆకర్శించేందుకే ఆత్మహత్య హైడ్రామా: వైసీపీ

విశాలాంధ్ర- బిట్రగుంట: కావలిలో గురువారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఆయన దృష్టిని ఆకర్షించేందుకే బుధవారం పైడి హర్ష ఆత్మహత్యాయత్నం హైడ్రామా ఆడారని బోగోలు మండల వైసీపీ దళిత నాయకులు ఆరోపించారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అతనిపై నమోదైన కేసులు టీడీపీ హయాంలోని వన్నారు. అప్పుడు గుర్తుకు రాని ఆత్మమాభిమానం ఈరోజే గుర్తుకు రావడం వెనుక ఆంతర్యం అర్థం చేసుకోవాలన్నారు. ఆయనను పార్టీలోకి రమ్మని ఎమ్మెల్యే ఒత్తిడి తేవడానికి అతను కనీసం వారు మెంబర్ కూడా కాదన్నారు. జాతీయ రాజకీయం నిర్వహిస్తున్న వ్యక్తి పోలీసు కుటుంబాల గురించి మాట్లాడిన మాటలు వారిని బెదిరించడం కాదా?అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తూపిలి పెంచలయ్య, పత్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య , దళిత నాయకులు సుందరరాజు, సాల్మన్ రాజు, యువత నాయకుడు మేకల శ్రీనివాసులు, పార్టీ నాయకులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి వైయస్సార్ బీమా ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-నెల్లూరు: చంద్రబాబు సమావేశంలో జరిగి న తొక్కిసలాటలో చనిపోయిన 8 మంది కుటుంబాలకు వైయాస్సార్ బీమా పథకం ద్వారా ఆయా కుంటుంబాలకు రూ 10వేల ఆర్థిక సహాయం అందించారు. కందుకూరు పట్టణంలోని కాకుమాని రాజా ,కొండముడుసు పాలెం గ్రామంనకు చెందిన కలవకూరి యానాదికి వైయాస్సార్ బీమా పథకం 5. లక్షలు మంజూర య్యాయి. ప్రస్తుతం మట్టి ఖర్చుల నిమిత్తము తక్షణ సహాయం రూ 10వేలు అందించినట్లు అధికారులు , ఇంటూరి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , వైసీపీ నాయకులు కె. మల్లికార్జునరావు సిహెచ్. జయమ్మ వాలంటీర్ శ్రీకాంత్ పి. కోటేశ్వరరావు కె. సుబ్బారావు యం.మధుబాబు తదితరులు పాల్గొని మృతిని కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

మృతుల కుటుంబాలకు జనసేన ప్రగాఢ సానుభూతి

విశాలాంధ్ర- నెల్లూరు: చంద్రబాబు నాయుడు రోడ్‌షోలో మృతిచెందిన కుటుంబాలకు జనసేన పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిందని జనసేన నాయకులు పొను గోటి రాజేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కందు కూరులో మాట్లాడుతూ తొక్కిసలాటలో 8 మంది మృతి చెందటం బాధకలిగిందన్నారు. చంద్రబాబు రోడ్ షో ప్రదేశంలో మున్సిపాల్ అధికారులు ముందుగా కల్వర్టు గుర్తించి వాటి పై కప్పులు ఏర్పాటు చేసి ఉంటే ఇటువంటి సంఘటనలు జరిగి ఉండేవి కావని ఆయన అభిప్రాయ పడ్డారు. భవిష్యత్‌లో పబ్లిక్ సమావేశాలు జరిగే ప్రదేశాలలో స్థానిక సంస్థలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

టెన్నిస్ క్రీడా కారుడు కిష్టయ్య మృతి

విశాలాంధ్ర- కోవూరు: పోతి రెడ్డి పాలెం గ్రామానికి చెందిన పసుపు లేటి కిష్టయ్య టెన్నిస్ ప్లేయర్ గురువారం అకాల మృతి పట్ల పలువురు అభిమానులు పలు పార్టీ నాయకులు, సంతాపం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ యుద్ధన పూడి నాగరాజు మాట్లాడు తూ ఆయన లేని తీరనది అని సానుభూతి తో సంతాపం వ్యక్తం చేసారు. అధిక సంఖ్యలో ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి గటించారు.

విద్యలో విప్లవాత్మక మార్పులు సీఎం జగన్మోహన్ రెడ్డి కే సాధ్యం

- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర- మనుబోలు: గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ఎవరో కలలో కూడా ఊహించని విధంగా పాఠశాలల రూపురేఖలను సమగ్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం మనుబోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ తాము చదువుకునే రోజుల్లో ఇలాంటి ముఖ్యమంత్రి లేరని, ఉండివుంటే తమ చదువులు కూడా ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగేవని, ఇలాంటి ముఖ్యమంత్రి ఆ రోజుల్లో లేకపోవడం తమ దురదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ తరం విద్యార్థులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా లభించ డం ఒక వరమని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలనే లక్ష్యంతో ట్యాబ్ ల పంపిణీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోయినా విద్యార్థులు అన్ని సమయాల్లో ఉపయోగించు కునేలా బైజూస్ కంటెంట్ తో ట్యాబ్ ను రూపొం దించినట్లు చెప్పారు. విద్యార్థులకు ఏం కావాలో ముందు తెలుసుకుని, ఆ మేరకు ఏ ఇబ్బంది లేకుండా అన్ని సమకూ రుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. నాడు నేడు పనులతో పాఠశాలల రూపు రేఖలు మార్చిన ముఖ్యమంత్రి, అమ్మ ఒడి తో తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలను గౌరవిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతంగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావా లన్నారు. మనుబోలు మండలంలో రూ. 1.26 కోట్ల విలువైన 392 ట్యాబ్‌లను విద్యార్థు లకు, ఉపాధ్యాయులకు అంది స్తున్నట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గం మొత్తం రూ.10 కోట్ల విలువైన 3,130 ట్యాబ్ లను అందజేస్తున్న ట్లు చెప్పారు. అనం తరం విద్యా ర్థులకు, ఉపాధ్యాయులకు బైజుస్ కంటెంట్‌తో రూపొందించిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ వజ్రమ్మ, వైస్ ఎంపిపి వెంకట రమణారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ బాలకోటమ్మ, ఎంఈఓ శేషాద్రి వాసు, ఇన్‌చార్జి హెచ్‌ఎం కాంతారావు, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, మహేంద్ర వర్మ, దువ్వూరు సుధాక ర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,ఎడం మల్లికార్జున్ రెడ్డి, కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్, కాకి తాలపూరు సర్పంచ్ ఏడుకొండలు, వెంకట సుబ్బయ్య యాదవ్, గుమ్మ రవీంద్ర, చాన్ బాషా, మోహన్ నాయుడు, సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్, పంచాయతీరాజ్ డిఈ చంద్రశేఖర్, కార్తీక్ హౌసింగ్ ఏఈ రవికుమార్, విద్యుత్ ఏఈ రవికుమార్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ఇంటి వద్దకే సంక్షేమం

సచివాలయ వాలంటీర్ల సమావేశంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర- మనుబోలు: ప్రజల ఇంటి వద్దకే సంక్షేమాన్ని చేరుస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మనుబోలు వెంకటేశ్వర కల్యాణ మండపంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంక్షేమాన్ని ప్రజల ఇంటి వద్దకే చేర్చే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను పెట్టారని పేర్కొన్నారు.వాలంటరీ లను ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధులతో సత్ సంబందాలతో వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది పనిచేయాలని కోరారు. మూడేళ్ళలో వాలంటరీ వ్యవస్థ అత్యంత బలోపేతమైందన్నారు. గడపగడపకు మనప్రభుత్వం తో అందరినీ సీఎం వైఎస్ జగన్ సమన్వయం చేస్తున్నారని తెలిపారు.ప్రతీ సచివాలయానికి ముగ్గురు సమన్వయ కర్తలను జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాలంటీర్లతో కలిసి సమన్వయ కర్తలు కలిసి పనిచేయాలని సూచించారు. సమన్వయ కర్తలు కూడా ప్రతీ గడపకూ వెళ్లాలన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని వివరించాలని, సమస్యలు గుర్తించాలన్నారు. అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ వైస్ ఎంపీపీ వెంకట్ రమణారెడ్డి, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, నెట్ కేఫ్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్, దాసరి మహేంద్ర వర్మ, ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎడం మల్లికార్జున్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వెంకటసుబ్బ యాదవ్, గుమ్మ రవీంద్ర, చాన్ బాషా, మోహన్ నాయుడు, కాగితాలపూరు సర్పంచ్ ఏడుకొండలు, కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్, గుండాల ఆదినారాయణ, ఆవుల తులసీరామ్ యాదవ్, సర్వేపల్లి సోషల్ మీడియా కోకన్వీనర్ గుంజి రమేష్, మండల వ్యాప్తంగా అధికారులు, వాలంటీర్ వ్యవస్థ ,సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరులో ఘటన మృతులకు నివాళులు

విశాలాంధ్ర-రాపూరు: కందుకూ రు లో బుధవారం జరిగిన దుర్ఘటనలోమృ తి చెందిన వారికి టీడీపీ మండల నాయకులు గురువారం నివాళులర్పించారు. వెంకటగిరి మాజీ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు కందు కందుకూరులో మర ణించిన టీడీపీ కుటుంబ సభ్యులు, టీడీపీ అభ్యున్నతికి పా టుపడిన వీర సైనికుల మర ణా నికి చింతిస్తూ టీడీపీ రాపూరు మండల కమిటీ ఆధ్వ ర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల టిడిపి అధ్యక్షు లు దందోలు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, టిడిపి తిరుపతి పార్లమెంటు మైనార్టీ ఉపాధ్య క్షులు ముక్తార్, నియోజవర్గ తె లుగు రైతు ప్రధాన కార్యదర్శి బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, నియో జవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్, కస్టర్ యూనిట్ ఇన్చార్జి దువ్వూరు ఊరు శ్రీధర్ రెడ్డి,రాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణు గోపాల్, కోటూరుపాడు రాజా, వసంతు, మండల నా యకులు పాల్గొన్నారు.

సంఘటన స్థలంను పరిశీలించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర- నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో 8 మంది మంది తొక్కేసలాటలో మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు .గురువారం సిపిఐ ప్రతినిధి బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటన దురదృష్టకర సంఘటనని ఆయన అభిప్రాయ పడ్డారు. జనాభాని అంచనా వేసుకొని విశాలమైన ప్రదేశంలో సభ ఏర్పాటు చేసుకుని ఉండాల్సిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా తోపాటు ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్ గ్రేషియా వెంటనే అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు వెంటనే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. మాలకొండయ్య నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, కావలి నియోజకవర్గం సిపిఐ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చంద్రబాబు నివాళులు

విశాలాంధ్ర - గుడ్లూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో జరిగిన తొక్కిసలాటలో ప్రమాదవశాత్తు మృతి చెందిన స్థానిక మండల మృతుల కుటుంబాలను చంద్రబాబు , కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మరి కొందరు నాయకులు గురువారం పరామర్శించారు. చంద్రబాబు తొలుత గుండ్లపాలెం గ్రామానికి చెందిన ఉచ్చులూరి పురుషోత్తం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను తన సానుభూతిని తెలిపి , కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని, ఆర్థిక భరోసాని కల్పించారు. మానసిక వికలాంగు డైన మృతుని మనవడిని కూడా చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన మరో మృతుడు మర్లపాటి చిన్న కొండయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు వెంట నియోజకవర్గ టీడీపీ నాయకులు, స్థానిక మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు శ్రీను , పువ్వాడి వేణు , ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, రావూరి వేణు, మద్దసాని కృష్ణ , మేకపోతుల రాఘవులు, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టింబర్ డిపోను పరిశీలించిన గుంటూరు రేంజ్ ఆఫీసర్

విశాలాంధ్ర- బిట్రగుంట: ప్రతి ఏటా నిర్వహించే వార్షిక తనిఖీలలో భాగంగా బోగోలు మండలం విశ్వనాథరావు పేట లోని టింబర్ డిపోను గురువా రం గుంటూరు అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ హరి తనిఖీ చేశారు. రేంజ్ పరిధిలోని టింబర్ డిపోలను చెక్క నిల్వ కేంద్రాలను పరిశీలించి డిపోకు తరలిస్తున్న కలప వివరాలు స్టాక్ రిజిస్టర్ లను పరిశీలిస్తామని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏదైనా కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హరి తెలిపాడు పై తనిఖీలలో ఆయన వెంట అటవీ సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీ పాల నిల్వల గొడౌన్ల పరిశీలన

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని భాస్కరగిరి వారి కండ్రికలో అంగన్‌వాడీ పాలనిల్వల గోడౌన్లను బుధవారం రాత్రి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖడైరెక్టర్ డాక్టర్ సిరి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తతో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ పరిధిలో న్యూట్రిషన్ హెల్త్ డే సక్రమంగా నిర్వహిస్తున్నారా? ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు, రక్తహీనత, బరువు తక్కువ పిల్లల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాల నిల్వకేంద్రానికి సరఫరా చేసే పాలు నాణ్యత సకాలంలో అందుతున్నాయ? అనే అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెవెంట కావలి ప్రాజెక్టు అధికారి పద్మజాకుమారి, సూపర్వైజర్ సుహాసిని, డైరెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

సంక్రాంతి తర్వాత డిగ్రీ పరీక్షలు నిర్వహించాలి

విఎస్‌యు రిజిస్ట్రార్‌కి ఏబీవీపీ నాయకుల వినతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: యూనివర్సిటీ పరిధిలో నిర్వహించే డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలను సంక్రాంతి పండుగ తర్వాతకు వాయిదా వేయాలని విఎస్‌యు రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డికి ఏబీవీపీ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు సాయికృష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని, ఇలాంటి సంక్రాంతి పండుగ సమయంలో భోగి ముందు రోజు, కనుమ పండుగ తర్వాత రోజు పరీక్షలు నిర్వహిం చడం వల్ల పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతారని తెలిపారు. హాస్టల్ లో ఉండి చదువుకునే విద్యార్థులకు పండుగ రోజుల్లో పరీక్షలు నిర్వహించడం ఇబ్బందిగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ పరిధిలో నిర్వహించే డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలను సంక్రాంతి పండుగ తర్వాతకు వాయిదా వేయాలని తెలిపారు. లేని పక్షంలో పరీక్షలను అడ్డుకుంటామని హెచ్చరించారు. పరీక్ష లకు సంబంధించిన టైమ్ టేబుల్ యూనివర్సిటీ పరీక్షల విభాగం ఇప్పటికీ రెండు సార్లు విడుదల చేసిందని, అదే విధంగా పరీక్షలు జనవరి 26 వరకు వాయిదా వేశారని, 27 నుండి పరీక్షలు అంటూ ఫేక్ టైమ్ టేబుల్ సామాజిక మాధ్యమాలలో పెట్టి విద్యార్థులను అయో మయానికి గురిచేస్తోందని తెలిపారు. విద్యార్థులకు, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలకు యూనివర్సిటీ నుండి స్పష్టమైన పరీక్ష షెడ్యూల్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని పరీక్షలను జనవరి 9 నుండి 20 వరకు కాకుండా, వాటిని వాయిదా వేసి సంక్రాంతి పండుగ పూర్తి అయిన తర్వాత డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు దినేష్, రమణ, ముని పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శించిన కోకా చిరంజీవి

విశాలాంధ్ర - గుడ్లూరు: చంద్రబాబు సభ తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలను టీడీపీ గుడ్లూరు పట్టణ మాజీ అధ్యక్షులు కోకా చిరంజీవి గురువారం పరామర్శించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సభ కందుకూరులో బుధవారం రాత్రి జరుగుతుండగా జరిగిన తొక్కిసలాటలో ప్రమాద వశాత్తు సైడు కాలువలో పడి ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంలో గుడ్లూరు మండల్ పరిధిలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆయన పరిశీలించి, మృతులకు నివాలులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టిడిపికి ఎప్పటి నుంచో వెన్నుదన్నుగా ఉన్న కార్యకర్తలు ఈ అనుకోని ఘటనలో మృతి చెందడం చాలా దురదృష్టకరం అని కోకా చిరంజీవి విచారం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో గురువారంలక్ష్మీ నరసింహ పురం గ్రామంలో 8వ తరగతి విద్యార్థులకు, ఉచితంగా ఉపాధ్యాయులతో కలిసి కాగితాలపూరు ఎంపిటిసి గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్ ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులు రాణిం చాలని లక్ష్యంతో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టా రన్నారు. విద్యార్థులకు ఏం కావాలో ముందుగా తెలుసుకొని ఆ మేరకు ఇబ్బందులు లేకుండా అన్ని సమకూరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని కొనియాడారు. తల్లిదండ్రుల ఆలోచనలను గౌరవిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతంగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రు లకు ,మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ రాజేంద్ర ,సురేష్ ,సుల్తాన్ శ్రీనివాస్ కుమార్, అనురాధ ,రోశయ్య ,లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర-నెల్లూరు: కందుకూరు పట్టణంలో ఇదేమి ఖర్మా రాష్ట్రానికి కార్యక్రమంలో జరిగి న తొక్కిసలాటలో 8 మంది చనిపోవడం తో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం కందుకూరు పట్టణంలో పర్యటించి దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం మృతుల ఇండ్లకు వెళ్లి వారి భౌతిక కాయాలకు పూలదండలు వేసి, ఘనంగా నివాళులర్పించి సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్ సైదా ,కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చింతల వెంకటరావు, చింతరబోయిన నరేష్‌లు తెలిపారు.

అధికారం కోసం ఎంత మందిని బలి తీసుకుంటావు చంద్రబాబూ ?: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం మీడియా తో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కందుకూరు నియోజక వర్గంలో చంద్రబాబు రోడ్ షో లో తొక్కిసలాట జరిగి, ఎనిమిది మంది మృతి చెందిన ఘటన పై కాకాణి చంద్రబాబుపై ధ్వజమెత్తారు. అధికారం కోసం చంద్రబాబు ఇంకా ఎంత మందిని పొట్టన పెట్టుకుంటావు? కేవలం జనాభాను అధికంగా చూపించే ప్రయత్నంలో భాగంగా ఇరుకు సందులో అధిక జనాభాను తరలించడం వల్లే ఎనిమిది మంది మరణానికి ప్రధాన కారణం అన్నారు. పేదవాడి ప్రాణానికి వెలకట్టి వదిలేస్తావా.. చంద్రబాబు?' అని ప్రశ్నించారు. మృతుల కుటుంబాల ఘోష చంద్రబాబుకు తగులు తుందన్నారు. కూలీ కోసం సభకు వచ్చి, అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. గతంలో గోదావరి పుష్కరాల్లో 29 మంది మరణానికి కారణం కూడా చంద్రబాబే అని, చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి,వింత ప్రవర్తనే నేటి ప్రమాదానికి కారణం అన్నారు. రోడ్ షో కోసం భారీ బస్సును ఏర్పాటు చేసి ఇరుకు సందులో ఫొటోలు తీయడం కోసం బస్సును వెనక్కు ముందుకు నడపడం వల్లే మరణాలు సంభవించాయన్నారు. చంద్రబాబు సభకు వచ్చి మరణించిన వారు కూలీ పనులు చేసుకునే సామాన్య ప్రజలు, వాళ్ల కుటుంబాలకు చంద్రబాబు ఏమని సమాధానం చెప్తాడని నిలదీశారు. ఎనిమిది మంది మరణానికి ప్రధాన కారణమైన చంద్రబాబుపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని నెల్లూరు జిల్లా ప్రజలు చంద్రబాబుకు మరొకసారి సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నెల్లూరు జిల్లాలో పర్యటన చేసే ముందు నెల్లూరు ప్రజలకు చంద్రబాబు కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పా లన్నారు. 2014 సెప్టెంబర్ లో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాకు ప్రకటించిన వైజాగ్ చెన్నై ఇండస్ట్రి యల్ కారిడార్, ఆటో మొబైల్ హబ్, దుగ్గరాజు పట్నం పోర్టు, హోటల్ మేనేజ్మెంట్ ఇనిస్టిట్యూట్, ఎయిర్ పోర్ట్, స్మార్ట్ సిటీ ప్రకటన, మెరైన్ ఇనిస్టిట్యూట్, ఎరువుల కర్మాగారం ఏర్పాటు చేస్తామని 4లక్షలు కోట్లతో అభివృద్ధి చేస్తానని చెప్పిన ఆయన ఒక్క హామీ అయినా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు ప్రజలను నిరంతరం మోసం చేయడమే పని, తోక పత్రికలను అడ్డం పెట్టుకునే అధికారంలోకి రావాలని బాబు కలలు కంటున్నాడని, విభజన హామీలు వదిలి ప్యాకేజికి తలొగ్గిన ఘనుడు చంద్రబాబు అన్నారు. వీటన్నింటికి సమాధానాలు చెప్పిన తర్వాతే, జిల్లాలో అడుగు పెడితే బాగుంటుందన్నారు. అభివృద్ధి అంటే ఆయన పత్రికల్లో వార్తలు రాయించుకోవటం కాదని విలువలు, విశ్వసనీయత లేని చంద్రబాబుకు జనం బుద్ధి చెబుతారని, రాబోయే ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్లు వైసీపీ కైవసం చేసుకోవటం ఖాయం అన్నారు. చంద్రబాబు, తన సభలకు కూలీ కోసం వస్తున్న పేద ప్రజల ప్రాణాలకు భరోసా ఇస్తే బాగుంటుందని మంత్రి కాకాని అన్నారు.

పూర్తి సరికొత్త ఇన్నోవా హైక్రాస్ ధరలను ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) నేడు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న తమ నూతన ఇన్నోవా హైక్రాస్ ధరలను వెల్లడించింది. టయోటా విడుదల చేసిన ఈ నూతన వాహనం 18,30,000 రూపాయ ల నుంచి 28,97,000 రూపాయలు (ఎక్స్‌షోరూమ్)లో లభిస్తుంది. టయోటా ఈ సరికొత్త కారును నవంబర్ 2022న విడుదల చేయడంతో పాటుగా బుకింగ్స్ కూడా ప్రారంభించింది. ఎక్స్ షోరూమ్ ధరలు (గ్రేడ్ ల వారీగా) ఈ దిగువ సూచించిన రీతిలో ఉంటాయి. అన్ని గ్రేడ్‌లకూ భారతదేశ వ్యాప్తంగా ఒకే ధరలు వర్తిస్తాయి. ప్లాటినమ్ పెరల్ వైట్ కలర్‌కు అదనపు ప్రీమియం వర్తిస్తుంది.

స్పీడ్ లిమిటింగ్ ఫంక్షన్ గ్రేడ్

టయోటా నూతన గ్లోబల్ ఆర్కిటెక్చర్ (టీఎన్‌జీఏ) ఆధారంగా ఈ నూతన ఆఫరింగ్, టయోటా యొక్క అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన, అత్యాధునిక సాంకేతికతతో కూడిన నాణ్యత, మన్నిక, విశ్వసనీయతను వేడుక చేస్తుంది. ఈ వైవిధ్యమైన ఇన్నోవా హైక్రాస్ , అత్యంత ఆకర్షణీ యంగా, అత్యాధునిక సాంకేతికత కలిగి ఉండటంతో పాటుగా భద్రతతో కూడిన సౌకర్యం, ఉత్సాహంతో కూడిన సవారీ వంటి వాటి చేత ప్రతి సందర్భంలోనూ కోరుకునే వాహనంగా నిలువడమే కాదు ఒంటరిగా లేదంటే కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించినప్పటికీ అత్యంత అనుకూలంగా ఉంటుంది. సెల్ఫ్ చార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ టెక్నాలజీ ఈ విభాగంలో అత్యుత్తమ ఇంధన సామర్థ్యం అందిస్తుంది. ఈ కారణం చేత హరిత భవిష్యత్ కోసం తెలివైన ఎంపికగా ఇన్నోవా హై క్రాస్ నిలుస్తుంది. ఈ నూతన ఇన్నోవా హై క్రాస్‌లో 5వ తరపు సెల్ఫ్ చార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వ్యవస్థ టీఎన్‌జీఏ 2.0 లీటర్ 4 శాతం సిలెండర్ గ్యాసోలిన్ ఇంజిన్‌తో ఉంటుంది మరియు ఈ డ్రైవ్ సీక్వెన్షియల్ షిఫ్ట్ తో మోనోకోక్ ఫ్రేమ్ ఉండటం చేత గరిష్టంగా 137 కిలోవాట్ (183.7 హెచ్‌పీ) శక్తిని అందిస్తుంది. ఇది వేగవంత మైన యాక్స లరేషన్ అందిం చడంతో పాటుగా ఈ విభా గం లో అత్యుత్తమంగా 23.23కిలోమీటర్, లీటర్ మైలేజీ అంది స్తుంది. ఈ వాహనం టీఎన్‌జీ ఏ 2.0 లీటర్ 4 సిలెండర్‌గ్యాసోలిన్ ఇంజిన్‌ను డైరెక్ట్ షిఫ్ట్ సీవీటీ అవకాశంతో కూడా వస్తుంది. ఇది 129 కిలోవాట్ (171.6 హెచ్‌పీ) శక్తిని అందించడంతో పాటుగా ఈ శ్రేణిలో అత్యుత్తమంగా 16.13 కిలోమీటర్, లీటర్ మైలేజీ అందిస్తుంది. ఈ నూతన ఇన్నోవా హై క్రాస్ వాహనాలు సూపర్ వైట్, ప్లాటినమ్ వైట్ పెరల్, సిల్వర్ మెటాలిక్, ఆటిట్యూడ్ బ్లాక్ మికా, స్పార్కింగ్ బ్లాక్ పెరల్ క్రిస్టల్ షైన్, అవంత్ గ్రేడ్ బ్రాంజ్ మెటాలిక్ మరియు అత్యంత ఉత్సాహపూరితమైన నూతన కలర్ బ్లాకిష్ ఏగా గ్లాస్ ఫ్లేక్‌లో వస్తాయి. ఇంటీరియర్స్ బ్లాక్‌తో పాటుగా రెండు నూతన రంగులు చెస్ట్‌నట్ అండ్ బ్లాక్ మరియు డార్క్ చెస్ట్‌నట్‌లో వస్తూ అత్యాధునిక, ప్రీమియం అనుభూతులను అందిస్తుంది. నూతన ఇన్నోవా హై క్రాస్ అత్యంత ప్రాచుర్యం పొందిన టయోటా అనుభవాలను మూడు సంవత్సరాల వారెంటీ, ఒక లక్ష కిలోమీటర్లు ద్వారా అందిస్తుంది. దీనిని 5 సంవత్సరాలు 2,20,000 కిలోమీటర్ల వరకూ విస్తరించుకునే అవకాశం కూడా ఉంది. మూడు సంవత్సరాల పాటు రోడ్ సైడ్ అసిస్టెన్స్, ఆకర్షణీయమైన ఫైనాన్షియల్ స్కీమ్స్, 8 సంవత్సరాలు 160,000కిలోమీటర్ల వారెంటీని హైబ్రిడ్ బ్యాటరీపై పొందవచ్చు.